ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -177 | పేజీలు - 8 | వెల - 03/- | ఆదివారం 5 అక్టోబర్ 2025



# ఆటో డ్రైవర్ల సేవలో

## ఒక్కో ఆటో డ్రైవర్ ఖాతాలో 15వేలు జమ

**గత ప్రభుత్వ లో ఆటోడ్రైవర్ల వెతలు చూశాం**

**అందుకే ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించాం**

**ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్న సిఎం బాబు**

**రోడ్ల గుంతలను పూడ్చడంతో ప్రమాదాలు నివారించామన్న పవన్**

విజయవాడ, **అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్:-**
ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ శనివారం ప్రారంభించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉండవల్లి నుంచి ఆటోలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్మిగతా 2లో...



# పార్టీ శ్రేణులతో మమేకం కావాలి



- ఆయా వర్గాల అభివృద్ధి, సంక్షేమం, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి
- స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి
- జన సైనికులు, వీర మహిళలకు భరోసా కల్పించే దిశగా అడుగులు
- 'జెన్ జి'తో ఎప్పటికప్పుడు చర్చిస్తూ ఉండండి... నవ తరం ఆలోచనలు, తెలుస్తాయి
- నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో జనవాణి నిర్వహించాలి
- జనసేన శాసన సభా పక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ప్రవన్ కల్యాణ్

విజయవాడ, **అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్:-**
'ప్రజా ప్రతినిధులుగా అందరం యువత, మహిళల ఆకాంక్షలను అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఆయా వర్గాల అభివృద్ధి, సంక్షేమం, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి' అని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పష్టం చేశారు. ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన, రహదారుల నిర్మాణం, అభివృద్ధి, రక్షిత తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డుల ఏర్పాటు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీటికి అవసరమైన ప్రాజెక్టులు సాధన, నిధులు సమీకరణపై మిగతా 2లో...

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

**శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే సాకారం**

**కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ**

**బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్**


2లో.

# ఆదాయంలో ఏపీ జోరు.. జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

- సెప్టెంబర్‌లో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు
- నికర జీఎస్టీ రాబడి రూ.2,789 కోట్లుగా నమోదు
- గతేడాదితో పోలిస్తే 7.45 శాతం పెరిగిన నికర రాబడి
- పెట్రోలియం వ్యాట్‌తో ఖజానాకు రూ.1,380 కోట్ల ఆదాయం
- వృత్తిపన్ను వసూళ్లలో 43.75 శాతం భారీ వృద్ధి



2లో.




# స్థానికంపై ముందుకే

## ప్లాన్-ఏ కాకపోతే ప్లాన్-బీకి సన్నాహాలు

**కోర్టుల్లో అఫిడవిట్ల నేపథ్యంలో సర్కారు నిర్ణయం**

**అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలి : మంత్రులకు సీఎం దిశా నిర్దేశం**

**అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్:-**
'ఇప్పటికే చాలా ఆలస్యమైంది. అందువల్ల ప్రభుత్వ పరంగా రిజర్వేషన్లు సాధ్యం కాకపోతే.. పార్టీ పరంగానైనా ముందుకెళ్లాలి. కానీ ఎన్నికలకు వెళ్లి తీరాలి.. అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలి%ొ%' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులకు తాజాగా చేసిన దిశా నిర్దేశం ఇది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి కొందరు హైకోర్టుకు వెళ్లటం, ఈనెల 8న దానిపై తీర్పు వెలువడనుండటం, మరికొందరు ఇదే అంశంపై సుప్రీంకోర్టు గడపతొక్కటం తదితర పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ నేతలకు సీఎం ఈ రకంగా ఆదేశాలిచ్చినట్టు తెలిసింది. దీనిపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌తో కూడా ఆయన పలు దఫాలు సమాలోచనలు చేశారు. వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో స్థానిక సంస్థల్లో 22.78 శాతం మేర రిజర్వేషన్లను ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించారు.మిగతా 2లో...

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు లొంగిపోవాల్సిందే

**ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది**

**వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం**

**జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా**

రాయ్‌పూర్, **అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్:-** నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు.
మిగతా 2లో...



## తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు..

# సుప్రీంకోర్టులో పిటిషన్

**హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన వంగ గోపాల్ రెడ్డి**

**ఈ నెల 6న విచారించనున్న జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం**

**ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలకు మోగిన నగారా**

న్యూఢిల్లీ, **అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్:-**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్ రెడ్డి అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.మిగతా 2లో...



# పీఓకేలో హింస...

**పాక్ చర్యలను తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ శాఖ**

**నిరసనకారులపై పాక్ దళాల అణచివేత**

**హింసాత్మక ఘటనల్లో 10 మందికి పైగా మృతి, పలువురికి తీవ్ర గాయాలు**



2లో.

# ఆటో డ్రైవర్ల సేవలో



,(మొదటి పేజీ తరువాయి)

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేరుకున్నారు. అనంతరం రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయన్నారు. ఆటో డ్రైవర్లందరికీ రూ. 15 వేలు ఖాతాల్లో జమ చేశామని ఆటో డ్రైవర్లకు ఇది నిజమైన పండగని అన్నారు. ఎవరూ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్‌లోనే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. చెప్పినట్లు చేసే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమన్నారు. గతంలో రోడ్ల పరిస్థితుల కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయం అంతా వాహనాల మరమ్మతులకే ఖర్చయ్యేదని.. టిడిపి రోడ్లను బాగుచేయించామన్నారు. చెప్పిన రోజు చెప్పినట్లు పనిచేసే ప్రభుత్వం తమదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారు. లబ్దిదారులకు రూ.436 కోట్లను అందించారు.

విజయవాడ ఉత్సవ్ బ్రహ్మాండంగా జరిగింది. ఓజీ సినిమా చూశారు.. దసరా పండగ చేసుకున్నారు. ఇవాళ ఆటో డ్రైవర్ల పండగలో ఉన్నాం. ఏ కార్యాలయానికి తిరగకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్న సందర్భమిది. గత ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోలేదు. 2024 ఎన్నికలు నా చరిత్రలో ఎప్పుడూ చూడనిది. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిపించారు. ఇప్పుడు మంచి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. 15 నెలల మా పాలనలో ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. పింఛన్ల మొత్తాన్ని భారీగా పెంచి ఆదుకుంటున్నాం. పింఛన్ల కోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వమిది. ఇప్పుడు రోడ్లు బాగుపడ్డాయి. ప్రయాణాలకు ఇబ్బంది లేదు. ఉచిత ప్రయాణ సౌకర్యంతో మహిళలు సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. ఆటో డ్రైవర్లలో చాలా మంది పేద వాళ్లే ఉంటారు. ఏడాదికి రూ. 15 వేలు ఇస్తే.. వారికి కొంత ఊరటగా ఉంటుంది. రోడ్లన్నీ అధ్వానంగా తయారైనా అదే ధోరణి. గతుకుల రోడ్లతో డ్రైవర్లు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా ఒకటే హామీ ఇస్తున్నా. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ గతుకులే గతుకులు.. మన ప్రభుత్వంలో ఎప్పుడూ ఆ పరిస్థితి రానివ్వం. మీకు ఎక్కడా వేధింపులు ఉండవు. జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. కానీ, ఒక్కటే గుర్తు పెట్టుకోవాలి. తిరిగేటప్పుడు మీ కదలికలన్నీ సీసీ కెమెరాల్లో రికార్డు అవుతాయి. ఎలాంటి ఇబ్బందులు సృష్టించొద్దని కోరుతున్నా. అప్పుడు లా అండ్ ఆర్డర్ బాగుంటుంది. మీ జీవితాలే కాకుండా.. పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మంచి చేయడమే మా పని. దేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సుమారుగా 750 సేవలను నేరుగా అందిస్తున్నాం. సాంకేతికతను ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం. అందరికీ అందిస్తున్నాం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది. జీఎస్టీ సంస్కరణలతో సూపర్ సేవింగ్స్. దసరా, దీపావళి, సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ. గత ఐదేళ్ల విధ్వంసం నా జీవితంలో చూడలేదు. దుర్మార్గులు రాజకీయాల్లో ఉంటే అభివృద్ధి శూన్యం. దుష్ట శక్తులు రాకుండా ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రోడ్లను పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తెచ్చినప్పుడు ఆటో డ్రైవర్ల భవిష్యత్ గురించి ఆలోచించామని.. ఆటో డ్రైవర్లను నిర్లక్ష్యం చేయొద్దని భావించి.. ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఆటో కార్మికులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. ఒక్కో డ్రైవర్‌కు రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. గ్రామస్థాయి నుంచి దేశ రాజకీయాలన్నీ ఆటో డ్రైవర్లే చర్చిస్తుంటారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. ఆనాడు ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు వేసుకుని చైతన్యరథంపై పర్యటించారు. ఇంట్లో ఎన్ని ఇబ్బందులున్నా నవ్వుతూ పలకరిస్తారు ఆటో డ్రైవర్లు. నేను కూడా ఆటో వెనుక కొటేషన్లు చదువుతూ ఉంటా. అవి చదువుతూ ఉంటే వారి మనస్సు ఏంటో అర్థమవుతుంది. ఆటోలో ఏ వస్తువు మరిచిపోయినా పోలీసులకు ఇస్తారు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చినట్లుగా ఆటో డ్రైవర్లను ఆదుకొనేందుకు ముందుకొచ్చాం. కూటమి ప్రభుత్వం రాగానే గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించాం. రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టి గుంతలకు మరమ్మతులు చేశాం అని లోకేశ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



## పీఓకేలో హింస... పాక్ చర్యలను తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,**అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్:-**

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో నిరసనకారులపై పాకిస్థాన్ దళాలు జరుపుతున్న అణచివేతను భారత్ తీవ్రంగా ఖండించింది. అక్కడి ప్రజలపై పాక్ సైన్యం దారుణాలకు పాల్పడుతోందని, ఈ హింసాత్మక ఘటనల్లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. గత కొన్ని రోజులుగా పీఓకేలో తమకు కనీస హక్కులు కల్పించాలని, వ్యవస్థీకృత అణచివేతను ఆపాలని కోరుతూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో ఇప్పటివరకు కనీసం 10 మంది పౌరులు మరణించగా, అనేకమంది గాయపడ్డారు. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. "పీఓకేలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న నిరసనలు, అమాయక పౌరులపై పాకిస్థాన్ దళాల దౌర్జన్యాలపై వస్తున్న నివేదికలను మేము గమనిస్తున్నాం. చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాల నుంచి వనరులను పాకిస్థాన్ ప్రణాళికాబద్ధంగా దోచుకోవడమే ఈ హింసకు అసలు కారణం" అని జైస్వాల్ విమర్శించారు. జమ్మూ కశ్మీర్, లడఖ్ ఎల్లప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని, భవిష్యత్తులో కూడా అలాగే ఉంటాయని ఆయన పునరుద్ఘాటించారు. పీఓకేలో జరుగుతున్న భయంకరమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ తప్పకుండా జవాబుదారీగా ఉండాలని భారత్ డిమాండ్ చేసింది. మరోవైపు, పాకిస్థాన్‌కు చెందిన మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీపీ) కూడా పీఓకేలో హింసపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులు, భద్రతా సిబ్బంది మరణాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాపాడాలని పేర్కొంది. నిరసనకారులతో పాక్ ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం కావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

## ఆదాయంలో ఏపీ జోరు.. జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

న్యూఢిల్లీ,**అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్:-**

ఏపీ ఆదాయార్జనలో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ ఆర్థికంగా పటిష్ఠమైన పునాదులపై పయనిస్తోంది. ప్రత్యేకించి 2025 సెప్టెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలాన్ని స్పష్టం చేస్తోంది. అంచనాలను మించి రాబడి నమోదు కావడం, వాణిజ్య పన్నుల శాఖ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో రాష్ట్రానికి నికర జీఎస్టీ రూపంలో రూ.2,789 కోట్ల ఆదాయం రాగా, స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.3,653 కోట్లుగా నమోదయ్యాయి. 2024 సెప్టెంబర్‌తో పోల్చి చూస్తే నికర రాబడి 7.45 శాతం పెరిగింది. ఇది రాష్ట్ర ఆర్థిక చరిత్రలో ఓ మైలురాయిగా అధికారులు అభివర్ణిస్తున్నారు. రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్‌టీ) రూపంలో రూ.1,185 కోట్లు, ఐజీఎస్‌టీ సర్దుబాటు ద్వారా మరో రూ.1,605 కోట్లు ఖజానాకు చేరాయి. రాష్ట్రంలో వస్తు వినియోగం పెరగడంతో పాటు, పన్నుల సేకరణలో అధికారులు కఠినంగా వ్యవహరించడమే ఈ వృద్ధికి కారణమని ప్రధాన వాణిజ్య పన్నుల శాఖ అధికారి ఎ. బాబు తెలిపారు. జీఎస్టీతో పాటు ఇతర పన్నుల వసూళ్లలోనూ ఏపీ ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధించింది. పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూపంలో సెప్టెంబర్‌లో రూ.1,380 కోట్ల ఆదాయం వచ్చింది. గత మూడు నెలలుగా పెట్రోల్ అమ్మకాలు నిలకడగా పెరగడమే ఇందుకు దోహదం చేసింది. మరోవైపు వృత్తిపన్ను వసూళ్లలో ఏకంగా 43.75% వృద్ధి నమోదవడం విశేషం. రాష్ట్రంలో వాణిజ్య కార్యకలాపాలు, ఉద్యోగిత పెరిగిందనడానికి ఇది సూచికగా నిలుస్తోంది.

## ఆత్మనిర్భర భారత్‌కు ఐటీఐలు కీలకం

న్యూఢిల్లీ,**అక్టోబర్ 4 రిపబ్లిక్ న్యూస్:-** ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు.

అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో

యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బ్జడెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ÷ూష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు లొంగిపోవాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు..

## తెలంగాణ స్థానిక ఎన్నికలు.. సుప్రీంకోర్టులో పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 6న ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమంటూ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు, బీసీ రిజర్వేషన్లకు సంబంధించి మాధవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఈ నెల 8న తిరిగి విచారణ జరపనుంది. ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రిజర్వేషన్ల అంశం హైకోర్టు, సుప్రీంకోర్టుకు చేరడం గమనార్హం. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది.

## పార్టీ శ్రేణులతో మమేకం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి శాసన సభ్యుడు అధ్యయనం చేసి ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. శనివారం రాత్రి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ శాసన సభా పక్ష సమావేశాన్ని నిర్వహించారు. మూడు గంటలపాటు సుదీర్ఘంగా సమావేశం సాగింది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పాలన, రాజకీయపరమైన అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ "ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ అయిదు నియోజకవర్గాల చొప్పున బాధ్యత తీసుకొని పార్టీ శ్రేణులతో మమేకం కావాలి. జన సైనికులు, వీర మహిళలకు భరోసా కల్పించే దిశగా అడుగులు వేయండి. ఈ క్రమంలో వారితోపాటు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించండి. తద్వారా ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారులకు సంక్షేమం ఏ విధంగా చేరుతుందీ, అక్కడి యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఏ విధంగా కల్పించాలి, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం లాంటి విషయాలపై దృష్టి సారించండి. అదే సందర్భంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కల్పిస్తున్న రహదారుల కల్పన, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించాలి. కూటమి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియచేయాలి. ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన, రహదారుల అభివృద్ధి, రక్షిత తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఇందుకోసం శాసన సభ పక్షం నుంచే ఒక్కో అంశంపై ఒక్కో కమిటీ వేసుకొందాము. ఆరు వారాల్లోగా ఆయా కమిటీలు నివేదికలు అందించాలి.

మీ నియోజకవర్గాలలో ఉన్న ప్రధాన సమస్యలపై కూలంకషంగా పరిశీలన చేయండి. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వాటిని చర్చించేందుకు సిద్ధంగా ఉండండి. అదే విధంగా మీ నియోజకవర్గాల్లో మీరు అనుసరించిన బెస్ట్ ప్రాక్టీసెస్, సక్సెస్ స్టోరీస్ ను పార్టీ కేంద్ర కార్యాలయానికి తెలియచేయండి. వాటిని సభ ముందుకు తీసుకువెళ్దాము. నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో జనవాణి కార్యక్రమాన్ని చేపట్టే దిశగా చర్యలు మొదలుపెట్టండి. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు, వారి బాధలు మరింతగా తెలుస్తాయి.

### స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యతలు

కూటమి పార్టీలపరంగా మీమీ నియోజకవర్గాల్లో మూడు పార్టీల సమన్వయ సమావేశాలు ప్రతి నెలా నిర్వహించాలి. ఆ సమావేశాల్లో కూటమి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకొనేలా ముందుకు వెళ్ళాలి. ఈ క్రమంలో సమష్టిగా ఆలోచనలు చేసి, ఒక్కటిగా గళం వినిపించాలి. కూటమిని బలపరుస్తూనే మన పార్టీని బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి. ఇందుకోసం మన పార్టీ తరఫున త్రిశూల్ వ్యూహాన్ని అమలు చేయాలి. ఇందుకు సంబంధించిన విధివిధానాలు త్వరలోనే మీకు తెలియచేస్తాను. వాటిని ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో అమలు చేయాలి.

## స్థానికంపై ముందుకే

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అప్పట్లో ఆ మేరకు అసెంబ్లీ తీర్మానించింది. తద్వారా రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా జాగ్రత్తపడ్డారు. కానీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్%ూ% బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామంటూ కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రకటించింది. ఆ మేరకు ఇప్పుడు జడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీల్లో రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. దాంతోపాటే ఎలక్షన్ షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. అయితే ఆ తర్వాత కొందరు ఇటు హైకోర్టును, అటు సుప్రీంకోర్టును ఆశ్రయించటంతో%ూ% 'ప్లాన్-ఏను అమలు చేయలేకపోతే ప్లాన్-బీకు వెళదాం%ూ%' అనే సంకేతాలను సీఎం రేవంత్ కాంగ్రెస్ శ్రేణులకు ఇచ్చారు. న్యాయస్థానాల్లో తీర్పులు ఎలా వచ్చినా%ూ% ఎన్నికలను ఆపకుండా 'ముందుకే వెళ్లేలా%ూ%' ప్లాన్‌ను అమలు చేయాలంటూ ఆయన వారికి మార్గదర్శనం చేశారు.%గతంలో కేసీఆర్ సర్కారు ఇచ్చిన 22.78 (ఇంచుమించు 23 శాతం) శాతం రిజర్వేషన్లకు అదనంగా ఇప్పుడు 19 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన సంగతి విదితమే. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, కుల గణన ప్రకారం వీటిని ఖరారు చేసినట్టు రేవంత్ సర్కారు చెబుతోంది.

# ఆటో డ్రైవర్ల సేవల పథకంలో హరీష్ బాబు

**రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబ సంక్షేమానికి కట్టుబడి ఉంది.- హరీష్ బాబు.**




**శ్రీ సత్య సాయి ధర్మవరం,అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్):**
ధర్మవరం మార్కెట్ యార్డ్ ఆవరణలో ఘనంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గత 15 నెలల కాలంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఇవి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో విజయవంతంగా అమలు అవుతున్నాయని తెలియజేశారు. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఆటో కార్మికుల కోసం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆటో, క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు వార్షికంగా రూ. 15 వేలు ఆర్థిక సాయంగా అందించబడుతుందని తెలిపారు. రాష్ట్రంలోని 2,90,234 మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా రూ. 436 కోట్లు జమ చేయబడ్డాయన్నారు. ఆటో డ్రైవర్ల పాత్ర సమాజంలో అత్యంత కీలకమని, వారి కుటుంబ భద్రత, వాహనాల సంరక్షణలో ఈ పథకం నిజమైన తోడ్పాటుగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అదనంగా, ఆటో యూనియన్ నేతల సూచనల ప్రకారం, ఈ నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లలో 80 శాతం మందికి డ్రైవింగ్ లైసెన్స్ లేని పరిస్థితి ఉందని, రవాణా శాఖ అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో నియోజకవర్గంలో ఒక మెగా లైసెన్స్ క్యాంప్ ఏర్పాటు చేసి ఇక్కడ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి లైసెన్స్ అందించేలా చూడమని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ద్వారా ఆటో డ్రైవర్లకి ఆర్థిక సాయం మాత్రమే కాకుండా వారి వృత్తి భద్రత, సామాజిక గుర్తింపు, ప్రభుత్వం పట్ల విశ్వాసం పెంపొందించడం వంటి లక్ష్యాలు కూడా సాధ్యమవుతాయన్నారు. ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్, మండలాల అధ్యక్షులు, రవాణా శాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి జర్నలిస్ట్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

**అనంతపురం(క్రీడలు), అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్):**



అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానంలో అక్టోబర్ 05 నుండి 08 వరకు నాలుగు రోజులపాటు జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జర్నలిస్ట్ క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయని జేశ్యాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి జగదీష్‌లు వెల్లడిరచారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కమిటి సభ్యులు అనంతపురం క్రీడా మైదానంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని వెల్లడిరచారు. ఈ క్రికెట్ టోర్నీకి రాష్ట్రంలోని 13 జిల్లాల జర్నలిస్టులు అందరూ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. నిత్యం ఎంతో పని ఒత్తిడితో ఉండే జర్నలిస్టులు అలా సరదాగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ ఒకే వేదికపైకి రావటం అందుకు అనంతపురం వేదిక కావడం సంతోషకరమన్నారు. మునుపెన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా అనంతపురం జిల్లాలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలు లీగ్ పద్ధతిలో జరుగుతాయన్నారు. అనంతరం అనంతపురం క్రీడ మైదానాన్ని జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సభ్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, బండారు శ్రావణ శ్రీ, పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, గుమ్మనూరు జయరాం, జేసీ అస్మిత్‌రెడ్డి, అమిలినేని సురేంద్రబాబు, పల్లె సింధూరరెడ్డి హాజరుకానున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి జగదీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు కోనంకి రవితేజ, జిల్లా ఉపాధ్యక్షులు యనుముల కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆటోకార్మికులకు అండగా చంద్రన్న కానుక

**-ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో ఆటో వాలా సంబరాలు**



**అనంతపురం రూరల్, అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్):**సూపర్ సిక్స్ –సూపర్ హిట్ అయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు ఫ్రీ బస్సు పథకాన్ని ప్రవేశపెట్టడంతో.. బెంబేలు చెందుతున్న ఆటో డ్రైవర్లు కోసం రాష్ట్రంలో శనివారం " ఆటో డ్రైవర్ల సేవ" కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెట్టారు. అందులో భాగంగానే అనంతపురం రూరల్ పరిధిలో రాప్తాడు ఎమ్మెల్యే సునీతమ్మ ఆధ్వర్యంలో పేద కుటుంబాల ఆసరా కోసం భరోసా కల్పించిన కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కోసం ఆటోమిత్ర పథకం క్రింద ఒక్కొక్క ఆటో డ్రైవర్ కు రూ. 15వేలు వారి ఖాతాలోకి శనివారం లాంఛనంగా డబ్బులు జమ చేయడంతో కళ్యాణ దుర్గం రోడ్డులో ఉన్న ఐరన్ మార్ట్ వద్ద ఆయా మండల కన్వీనర్ లు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు మండలకన్వీనర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. డబ్బులు జమ కావడంతో ఆటో కార్మికులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు మాకు కూటమి ప్రభుత్వం సరైన న్యాయం చేసింది అన్నారు.

# నార్పల పోలీసు స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**పోలీసుస్టేషన్లు, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలన...సమీక్ష**






**అనంతపురం శింగనమల, అక్టోబర్ 04, (రిపబ్లిక్ న్యూస్):** శింగనమల నియోజకవర్గంలోని నార్పల పోలీసు స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ వార్షిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ , పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డును సమీక్షించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. అక్రమ మద్యం, ఇసుక,మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ , తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. అవినీతికి తావులేకుండా అంకితబావంతో ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశు లు, ఎస్పీ సీసీ ఆంజనేయ ప్రసాద్, సి.ఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్ లు ఉన్నారు.

# దేవాలయాల్లో చోరీలకు పాల్పడే అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్

**రూ.22 లక్షలు విలువ చేసే బంగారు, వెండి, ఇత్తడి, రాగి స్వాధీనం**

**అనంతపురం క్రైమ్, అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్):**
దేవాలయాల్లో చోరీలకు పాల్పడిన ముఠాను కళ్యాణదుర్గం రూరల్,యు.పి.ఎస్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.22 లక్షల విలువ చేసే 12.350 కేజిల వెండి, 44 గ్రాముల బంగారు ఆభరణాలు, 20 కేజిల ఇత్తడి గంటలు మరియు 5 కేజిల రాగి బిందె స్వాదీనం చేసుకున్నారు. నగరంలో ప్రధాన పోలీసు కార్యాలయంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ వివరాలను వెల్లాడించారు.ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలలో చిత్రదుర్గం జిల్లా, హిరియూరు, అబ్బినహాల్, చెల్లికేర టౌన్ లలో పలు దేవాలయాలలో వెండి, బంగారు ఆభరణాలు, ఇత్తడి ,రాగి తదితర సొమ్ము చోరీకి గురయ్యాయి. ముగ్గురు స్నేహితులు పేకాట, తాగుడు, తదితర దుర్వ్యసనాలకు బానిసలు అయి బాగా అప్పులు చేశారు. ఈ అప్పులు తీర్చడానికి కోసం ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని భావించారు. దేవాలయాలు, ఊళ్లకు దూరంగా ఉన్న ఇళ్లలో దొంగతనాలు చేసి తద్వారా డబ్బులు సులువుగా సంపాదించాలని ఈ ముగ్గురూ ఒక ముఠాగా ఏర్పడి ఊళ్ళలో జన సంచారం లేని ప్రదేశాలలో ఉన్న ఇళ్లను, ఊరి చివరన ఉన్న దేవాలయాలను టార్గెట్



చేసుకున్నారు. దేవాలయాలు, ఇళ్లకు వేసిన తాళాలు పగులకొట్టి విలువైన బంగారు మరియు వెండి ఆభరణాలను, మరియు ఇత్తడి, రాగి వస్తువులను దొంగతనాలు చేశారు.వీటిపై దృష్టి సారించిన జిల్లా ఎస్పీ ఎలాగైనా నిందితులను పట్టుకోవాలని ఆదేశాలు జారీ చేశారు దీంతో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబుకు పక్కా సమాచారం అందడంతో కళ్యాణదుర్గం రూరల్,యు.పి.ఎస్ సి.ఐ లు నీలకంఠేశ్వర, వంశీకృష్ణల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి శనివారం ఉదయం కుర్లపల్లి క్రాస్ వద్ద శెట్టూరు మండలంలోని మాకోడికి గ్రామము,వి.మర్రిస్వామి (45).శెట్టూరు మండలంలోని మాకోడికి గ్రామము,వి. రాజు (37).శెట్టూరు మండల కేంద్రంలోని ముచ్చర్లపల్లి




శ్రీనివాసులు( 49) ఈ ముగ్గుర్ని అరెస్టు చేశారు. ఈ ముగ్గురు కూడా పాత నేరస్తులు. కర్నాటకలోని హిరియూర్ , అబ్బినహాళ్, చెల్లికెర పోలీసు స్టేషన్లలో దొంగతనం కేసులు, జిల్లాలోని శెట్టూరు, కళ్యాణదుర్గం రూరల్ యు.పి.ఎస్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇది వరకే లిక్కర్, గ్యాంబ్లింగ్ కేసులు ఉన్నాయి.కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో చాకచక్యంగా అంతర్రాష్ట్ర ముఠాను కళ్యాణదుర్గం రూరల్, రూరల్ యు.పి.ఎస్ సి.ఐ లు నీలకంఠేశ్వర, వంశీకృష్ణల బృందాలుగా ఏర్పడి పట్టుకున్నారు.సి.ఐ లు నీలకంఠేశ్వర, వంశీకృష్ణలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# ఆటో డ్రైవర్లకు కూటమి అండ

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**
**అంబరాన్ని అంటిన సంబరాలలో పల్లె సింధూర**
**కూటమి ఆధ్వర్యంలో భారీ ఆటో ర్యాలీ**
**ఆటోను నడిపిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**
**1122 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 68,30 వేలు ఆర్థిక చెక్ ను అందజేత**



**శ్రీ సత్య సాయి ప్రతినిధి, అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్):**
పేద కుటుంబాలకు ఆర్థిక ఆసరా .. ఆటో డ్రైవర్లకు భరోసా కూటమి ప్రభుత్వం కల్పించింది. ఈ పథకంతో ప్రతి ఏటా డ్రైవర్లకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందనుంది.జిల్లాలో కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు "ఆటో డ్రైవర్ సేవలో" పథకాన్ని పుట్టపర్తిలో ఘనంగా నిర్వహించారు.ఆటో కార్మికులు ఎంతో శ్రమ జీవులనీ వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆటో కార్మికుల సేవలో కూటమి ప్రభుత్వం లో భాగంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో శనివారం ఆటో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పుట్టపర్తి సాయి ఆరామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికుల సేవలో బాగంగా కూటమి ప్రభుత్వం శనివారం ఆటో డ్రైవర్లకు రూ.15వేలు దసరా కానుకగా డబ్బులు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 2,90,669 మంది ఆటో డ్రైవర్ల కు రూ.436.35 నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో 1122 మంది ఆటో డ్రైవర్లకు రూ.1,కోటి 68లక్షల 30 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని ఆటో కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రయాణికులకు ఆటో కార్మికులకు మెరుగైన సేవలు అందించి ఉత్తమ ఆటో డ్రైవర్లగా పేరుతెచ్చుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయంతో డ్రైవర్ తో పాటు ఆటోకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్



శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చే రూ.15 వేలు సామాజిక భద్రత కోసం ఇస్తోందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇంట్లో ఉన్న పిల్లలు చదువుకునేందుకు ప్రతి విద్యార్థికి ప్రత్యేక రూపాయలు తల్లికి వందనం ద్వారా అందజేస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా రూ.20 వేలు పెట్టుబడి సాయం అందజేస్తుందని ఇప్పటికే తొలి విడతగా 7 వేలు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. సత్య సాయి జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 90 శాతం నెరవేర్చినట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం సత్యసాయి జిల్లా లో ఉన్న ఆటో కార్మికుల కోసం రూ.8 కోట్ల రూ.50 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు. పేదలకు ఐదు రూపాయలకే ఎంతో రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అన్నా క్యాంటీన్ ద్వారా అందజేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని వీటివల్ల రాష్ట్రంలో ఏడు కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ప్రయాణం చేశారని ఇందుకు సుమారు పదివేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని దీనిద్వారా జీవిత





బీమా సౌకర్యం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్,ఆర్డీఓ సువర్ణ,సత్యసాయి జిల్లా ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కరుణసాగర్ రెడ్డి, బోయ రామాంజనేయులు, విజయ్ కుమార్,జయ చంద్ర,వలిపి శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి,రామకృష్ణ ,మల్లి రెడ్డి , రత్నప్ప చౌదరి ,గంగాధర్ నాయుడు, బెస్త చలపతి , ఓబులేసు ,మహమ్మద్ రఫీ ,సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, అంబులెన్స్ రమేష్ , గంగాధర్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చేపట్టిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి

**జనగణనలో కులగణన చేపట్టాలని ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తాం -సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ**

**అనంతపురం రామ్ నగర్, అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని రామ్ నగర్ లో జన గణనలో కుల గణన చేపట్టాలని, బీసీ కులాల జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో సీట్లు కల్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు కుల సంఘాలు ప్రజాసంఘాలతో కలిసి రాయల్ ఫంక్షన్ హాల్ లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసరి శంకర్రావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ కర్ణాటకలో జన గణనలో కులగణన చేపట్టారు వాటి ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించారు దాని ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో కూడా కుల గణన చేపట్టిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించారు ఎస్సీ ఎస్టీ కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. పక్కనే ఉన్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కుల గణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తా ఉన్నాం శాస్త్రంలో జన గణనలో కులగన చేపట్టాలి, సంక్షేమ కార్యక్రమాలలో వారి ఆర్థిక స్థితిగతులు అనుసరించి ఆయా వర్గాలు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. రాష్ట్రంలో మూడు నాలుగు మాసాలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేస్తుంది అందులో




భాగంగా జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులు బీసీలు కోల్పోయారని పేర్కొన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం కూడా మనది బీసీల ప్రభుత్వమని ఎన్నికల సమయంలో జపం చేస్తూనే మరోవైపు కుల గణన చేపట్టడానికి ముందుకు రావడంలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో 70 శాతం పైగా ఉన్న బీసీలకు కేవలం చిన్నాచితక పదవులు కొన్ని పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు 10 నుంచి 20 శాతం మధ్యలో ఉన్న అగ్రకులాల నాయకులు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు తప్ప డెబ్బై శాతం ఉన్న బీసీల నాయకులు ఎందుకు ప్రధాన పదవుల్లో ఉండకుండా ఉన్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగనన చేపట్టి బిసి కులాల జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 26 జిల్లాలలో సదస్సులు అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కుల సంఘాలు రాజకీయ పార్టీలో ప్రజా సంఘాలను కలుపుకొని చలో అమరావతి



పిలుపునిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలియజేశారు. అవసరమైతే చలో ఢిల్లీ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, మాజీ మేయర్ రాకే పరశురాం, మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, వైయస్సార్సీపీ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రమేష్ గౌడ్, ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు సాకే హరి, వడ్డెర సంఘం నాయకులు వడ్డే జయంత్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు మల్లికార్జున, రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు దాదా గాంధీ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్ఆర్ నాగభూషణం, బహుజన పార్టీ నాయకులు శ్రీరాములు, మైనారిటీ నాయకులు డాక్టర్ మైనుద్దీన్, సిపిఐ నాయకులు సంజీవప్ప, శ్రీరాములు ,కేశవరెడ్డి, రామకృష్ణ, కత్తి నారాయణస్వామి, పద్మావతి, గోవిందు, లింగమయ్య, రమణ, రాజేష్, సంతోష్, కుల్లాయిస్వామి, రమేష్, నాగార్జున, మల్లికార్జున, పెద్దయ్య, చిన్నప్ప, యాదవ్, హనుమంతు, కోటేష్, కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు

# నందిగామలో "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ఘనంగా ప్రారంభం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 4: (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం నందిగామ పట్టణంలో విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: "కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు %-% చేతల ప్రభుత్వం. రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సమస్యల్లో ఉన్నా, ప్రజా సంక్షేమంపై ఎన్డీఏ ప్రభుత్వం నిబద్ధతతో ముందుకెళ్తోంది. సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ కార్యక్రమంలో ఇచ్చిన హామీలను ఒకదాని తరువాత మరొకదిగా అమలు చేస్తూ, డ్రైవర్ సోదరుల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే ఈ పథకం లక్ష్యం," అని తెలిపారు. లబ్ధిదారులకు నేరుగా నగదు జమ నందిగామ నియోజకవర్గం లోని 2,511 మంది ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో రూ. 3.75 కోట్లు నేరుగా జమ చేయబడ్డాయని ఆమె వెల్లడించారు.

## డ్రైవర్ల స్పందన:

డ్రైవర్లు స్పందిస్తూ, "గత ప్రభుత్వ కాలంలో వచ్చిన మద్దతు తక్కువగా ఉండేది. కానీ ఈ ప్రభుత్వం నిజమైన ఊరటను అందిస్తోంది. ఇది మాటల ప్రభుత్వం కాదు %-% చేతల ప్రభుత్వం" అని తెలిపారు. ఆటో ర్యాలీ %ద% సీఎం ప్రసంగం వీక్షణ ఈ కార్యక్రమం లో భాగంగా, ఎమ్మెల్యే సౌమ్య రైతుపేట పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు ఆటో ర్యాలీలో డ్రైవర్లతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష ప్రసంగాన్ని డ్రైవర్లతో కలిసి వీక్షించారు. లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కావడంతో, ఆటో డ్రైవర్లు ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, "థాంక్యూ సీఎం సార్ %-% జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్" నినాదాలతో హర్షాతిరేకాన్ని వ్యక్తం చేశారు.

## హాజరైన ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, కూటమి నేతలు, కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్లు, వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, టిడిపి %-% జనసేన కార్యకర్తలు, అధికారులు, ఆటో మరియు క్యాబ్ డ్రైవర్ల సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమానికి బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్4 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడలోముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో విజయవాడలో నిర్వహించనున్న "ఆటో డ్రైవర్ల సేవలో" మహా కార్యక్రమానికి హాజరయ్యే ఆటో డ్రైవర్లు, వాహన మిత్రుల బృందం జగ్గయ్యపేట నుండి ప్రత్యేక బస్సుల ద్వారా బయలుదేరింది. ఈ బస్సులకు శుభయాత్రగా జెండా ఊపి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: "ఆటో డ్రైవర్లు మన సమాజంలో కీలకంగా సేవలందిస్తున్నారు. వారి శ్రమకు గుర్తింపుగా ప్రభుత్వం అందిస్తున్న సహాయం ప్రతి డ్రైవర్ కుటుంబానికి మద్దతుగా నిలుస్తుంది. జగ్గయ్యపేట నుండి బయలుదేరుతున్న ప్రతి వాహన మిత్రునికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు." ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, వాహన మిత్ర సంఘాల ప్రతినిధులు, అనేక మంది అభిమానులు పాల్గొన్నారు.

# శుభజన్మదిన సందర్భంగా కోగంటి బాబు కు టీడీపీ నాయకుల శుభాకాంక్షలు




**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అక్టోబర్4 (రిపబ్లిక్ న్యూస్)** శనివారం కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి సత్యనారాయణ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనను సాదరంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేయించి, బాబు కు ఆరోగ్యంగా, ఆనందంగా ఆయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొని బాబుపై తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. శుభదినాన్ని సందడిగా, సాంప్రదాయపూర్వకంగా జరుపుకున్నారు.

# వేములపల్లిలో విషాదం

## : గల్లంతైన కీర్తన మృతదేహంగా కన్పించిన చిన్నారి



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అక్టోబర్4 (రిపబ్లిక్ న్యూస్)**
ఇది నిజంగా విషాదకరమైన సంఘటన. కంచికచర్ల మండలం వేములపల్లిలో చిన్నారి కీర్తన గల్లంతై, తరువాత మృతదేహంగా కనిపించడం కుటుంబానికి, స్థానికులకు గాఢమైన శోకాన్ని కలిగించే విషయమే. ఇలాంటి ఘటనలు మన మనసును బాధపెట్టేవే. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు చూపిన శ్రమను ప్రశంసించాల్సిందే, కానీ ఒక పసిబిడ్డను కోల్పోయిన కుటుంబ బాధను మాటల్లో వ్యక్తం చేయడం చాలా కష్టం. ఈ ఘటనపై పూర్తి సమాచారం మరియు అవసరమైతే ప్రభుత్వం నుంచి సహాయం కూడా అందించబడాలని ఆశిద్దాం. చివరిగా, చిన్నారి కీర్తన ఆత్మకు శాంతి కలగాలని, ఆమె కుటుంబానికి ఈ క్లిష్ట సమయం లో ధైర్యం దక్కాలని కోరుకుందాం.

# ఎన్టీఆర్ జిల్లాలో పవన్ కళ్యాణ్ చంద్రబాబు చిత్రపటాలకి పాలాభిషేకం





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్4: (రిపబ్లిక్ న్యూస్)** ఆటో డ్రైవర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ప్రారంభాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు విజయవాడ సింగ్‌నగర్‌లో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరై మాట్లాడుతూ, "రాష్ట్ర ఖజానా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి పని చేస్తోంది. ఎన్నికల ముందు ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలు వేగంగా అమలవుతున్నాయి," అని పేర్కొన్నారు. ప్రత్యేకంగా "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం కింద, గత ప్రభుత్వంతో పోలిస్తే 50% అధికంగా రూ. 15,000/- ఆటో డ్రైవర్ల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కూటమి పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని కార్యకర్తలు భావిస్తున్నారు.

# ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, అక్టోబర్ 4: (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్‌లో ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమం శుభ్రంగా, అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరయ్యారు. విశిష్ట అతిథిగా మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యే పేర్కొన్నారు: "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతతో పనిచేస్తోంది. ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమం దానికి నిదర్శనం. ఎండ, వాన లెక్కచేయకుండా పనిచేస్తూ తమ కుటుంబాలను పోషిస్తున్న ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ మద్దతు అత్యవసరం. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా రూ. 436 కోట్లు డ్రైవర్ మిత్రులకు ప్రభుత్వం చెల్లించింది.
జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన 2002 మందికి, మొత్తం రూ. 3.30 కోట్ల లబ్ధిచేకూరింది."
అలాగే, సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరాయని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని ఎమ్మెల్యే చెప్పారు. అమరావతి అభివృద్ధిపై మాట్లాడుతు, "ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అమరావతిని తిరిగి అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారు. టెండర్లు పిలిచి పనులు వేగంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండానే, అమరావతిలోనే ఉద్యోగావకాశాలు పొందే విధంగా సీఎం కృషిచేస్తున్నారు," అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, మండల స్థాయి నాయకులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్4 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో, విజయవాడ సింగ్ నగర్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆటోడ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ సందర్భంలో జరిగింది. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభానుతో పాటు, దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు మరియు నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు ప్రాశస్త్యంగా హాజరయ్యారు. నాయకుల ప్రతిమలకు పాలాభి షేకం చేయడం ద్వారా వారి సేవలను గౌరవిస్తూ, పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలపైన ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యం. **ముఖ్యాంశాలు:** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యం
విజయవాడ, సింగ్ నగర్‌లో నిర్వహించిన పాలాభిషేకంఆటోడ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళల పాల్గొనడం జరిగింది.

# "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకం ప్రారంభం..

## జిల్లాలో 9,275 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15 వేలు లబ్ధి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ -శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ





**అనంతపురం శింగనమల,అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్):** సూపర్ సిక్స్ పథకం హామీలో భాగంగా మరో హామీని నెరవేరుస్తూ.."ఆటోడ్రైవర్ల సేవలో.." పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం ప్రారంభం సందర్భంగా శనివారం శింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రం చెరువు వద్దనున్న ముసలమ్మ కట్ట నుంచి ఆటోల ర్యాలీని పచ్చజెండా ఊపి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, తదితరులు ప్రారంభించారు. అనంతరం ఆటో ఎక్కి అక్కడి నుంచి సచివాలయం వరకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ దండు శ్రీనివాసులు, ఎంపీపీ సునీత, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, డిటిసి వీర్రాజు, ఆర్డీఓ కేశవ నాయుడు, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపిడిఓ సాల్మన్ రాజు, డిస్టిక్ మిషన్ వాత్సల్య , మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాల, సచివాలయం - 1 వద్ద నిర్వహించిన "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ "ఆటోడ్రైవర్ల సేవలో.." పథకం కింద జిల్లాలో 9,275 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 15 వేల చొప్పున 13,91,25,000 రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఇదేవిధంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గాలలో కూడా ఈ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. గత కొన్ని రోజులుగా ఆటోడ్రైవర్ల సేవలో పథకానికి సంబంధించి అర్హత కలిగిన వారిని గుర్తించడం జరిగిందని, అయినా కొంతమందికి ఈ పథకం రాలేనివారు ఉండవచ్చని, కొన్ని ఛలానాలు కట్టలేని పరిస్థితి, ఫిట్నెస్ సర్టిఫికెట్ సమస్యలకు సంబంధించి ఉన్న కేసులు లాంటి చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నట్లయితే దానికి ఒక గ్రీవెన్స్ మోడ్యూల్ ని సిద్ధం చేయడం జరిగిందన్నారు. వాట్సాప్ లో మనమిత్ర కార్యక్రమం ద్వారా వాట్సాప్ నంబర్ కి గ్రీవెన్స్ మోడ్యూల్ పెట్టుకోవడం జరిగిందని, ఈ పథకం కింద ఎవరికైనా అర్హత ఉన్నా రాలేని పరిస్థితి ఉంటే గ్రీవెన్స్ మోడ్యూల్ ని వాడుకోవాలని కోరారు. ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లు అర్హత ఉండి ఫిట్నెస్, చలానాలు ఏమన్నా పెండింగ్ ఉన్నట్లయితే వారు దయచేసి క్లియర్ చేసినట్లయితే ఖచ్చితంగా రాబోయే రోజుల్లో అర్హత ఉన్న వారికి ఆర్థిక సహాయం జమ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ సమాచారం ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక సచివాలయంలో గాని, గ్రీవెన్స్ మోడ్యూల్ ను గాని తెలియజేయాలని, దీనిని ఖచ్చితంగా వాడుకోవాలని సూచించారు. సింగనమల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తామన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జువ్వాడి జయంతి వేడుకలు



**మల్లాపూర్ సెప్టెంబరు 5 (రిపబ్లిక్ న్యూస్)**
దివంగత మహానేత స్వర్గీయ శ్రీ జువ్వడి రత్నాకర్ రావు గారి 98వ జయంతి కార్యక్రమాన్ని వేంపల్లి గ్రామంలో అంబేద్కర్ చౌరస్తాలో జువ్వడి రత్నాకర్ రావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మంత్రిగా ఉన్న సమయంలో వేంపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు వారు చేసిన సేవలను ఇప్పటికీ మదిలోనే మెదులుతున్నాయని యువజన కాంగ్రెస్ నాయకులు పోతు శేఖర్ కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిట్టపల్లి జలపతి రెడ్డి, అర్కల గంగారెడ్డి, సకినపల్లి శంకర్, గుగ్లవత్ అంకె నాయక్, కనక లక్ష్మణ్ గుగ్లవత్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఆశీర్వాదం



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అక్టోబర్4 (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో పార్టీ నాయకుడు కర్రి సతీష్ మేనకోడలికి నిర్వహించిన నూతన వస్త్రాలంకరణ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ప్రత్యేక అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి మంగళకాంక్షలు తెలియజేశారు. పార్టీలోని పలువురునాయకులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై వేడుకకు శోభని కలిగించారు.

# రాయికల్ అర్మురిశివ ను సన్మానించీన బిజెపి నాయకులు



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 04, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన పూర్వ బిజెపి బూత్ అధ్యక్షులు గారైన కీర్తి శేషులు ఆర్మూర్ శంకర్ కుమారుడైన ఆర్మూర్ శివ జిఏడి డిపార్ట్మెంట్లో సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించినందుకుగాను బిజెపి నాయకులు శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ బిజెపి అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి బొడగం మోహన్ రెడ్డి గాజంగి అశోక్ బొమ్మకంటి రాంగోపాల్ వాసం నరసయ్య ఆసరి మల్లేష్ పాల్గొన్నారు

# వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి చిన్నారికి ఆశీర్వాదించిన డాక్టర్ జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్4 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణ శివారులోని పల్లగిరి కొండపై ఉన్న వెంకటేశ్వరస్వామి వారి గుడిలో, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురె రాంబాబు మనుమడి అన్న ప్రాసన కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నేతలతో కలిసి హాజరై చిన్నారిని ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాయికల్ శాఖ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ మెంటల్ హెల్త్ అండ్ వెల్ బిన్ ఆధ్వర్యంలో పై అవగాహనా ర్యాలీ.






**రాయికల్ పట్టణం, అక్టోబర్ 04,( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాములు గారి పిలుపుమేరకు లైన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ మోర హనుమాన్లు గారి సహకారంతో మెంటల్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ పై అవగాహనాలో భాగంగా స్థానిక రాయికల్ శివాజీ విగ్రహం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డీసీలు లయన్ బత్తిని భూమయ్య మేకల రమేష్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ కుమార్ ప్రధాన కార్యదర్శి బోడుగం అంజిరెడ్డి కాటిపెల్లి రామిరెడ్డి దాసరి గంగాధర్ మచ్చ శేఖర్ ఎద్దండి దివాకర్ రెడ్డి సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణం శివాజీ విగ్రహం వద్ద మాజీమంత్రి
## జువ్వాడి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా
# నివాళులు అర్పించిన మాజీమంత్రి జీవన్ రెడ్డి





**రాయికల్ పట్టణం, అక్టోబర్ 04, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణము శివాజీ విగ్రహం వద్ద మాజీ మంత్రి జువ్వడి రత్నాకర్ రావు 98 జయంతి ఉత్సవాలలో మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు ఆయన మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు రాయికల్ మండలానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని ఫీడర్ బెల్ట్ 7కోట్లు తో మంజూరు చేయించి రాయికల్ మండలంలో పలు గ్రామాలకు నీరు అందించాలని ఆ రోజుల్లో తీసుకొచ్చాడని అది పూర్తి పనులు కాక ఆగిపోయిన దానికి నేను మూడు కోట్ల 98 లక్షలు రూపాయలు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని అలాగే ఉప్పుమడిగి 132 కెవి అతని అయములో జరిగిందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి,తో గోపీ రాజరెడ్డి,గోపాల్ రెడ్డి, కొయ్యడి మహిపాల్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల రమేష్, దాసరి గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ బాపూరావు నరసయ్య, మునుభాయ్,నాగిరెడ్డి తిరుపతి, కొత్తపేట గ%శీ%గారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారుద

# దీపావళి పండుగ సందర్భంగా పేకాట ఆడిన, స్థలంలో ఆడించిన జైలుకే: కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా స్టాఫర్,అక్టోబర్ 05రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి తన కార్యాలయంలో శనివారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ... దీపావళి పండుగ ఉందని గ్రామాలల్లో పేకాట ఆడిన, ఆడించిన కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ఎక్కడైనా పేకాట ఆడితే ఆ స్థలం యజమానిపై కూడా కేసు నమోదు చేస్తామని చెప్పారు. పేకాట వల్ల వచ్చేది ఏమీ ఉండదని, అనవసరంగా జీవితాలు నాశనం(పాడు) చేసుకోవద్దని, తాగుడుకు బానిసై చివరికి అప్పులు చేసి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని చెప్పారు. సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్ మండల పరిధిలల్లో ఎవరైనా పేకాట ఆడితే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని సీఐ వెంకట్ రెడ్డి ప్రజలను సూచించారు.

# పొన్న గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.



**పొన్న 04 అక్టోబర్( ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
సిరికొండ మండలం పొన్న గ్రామంలో సద్దుల బతుకమ్మ మహిళలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలందరూ ఒక్కచోటికి చేరి, ఆడిపాడుతూ సంబరాలు చేసుకున్నారు. తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. మన సాంప్రదాయాలను ఉట్టిపడే విధంగా పొన్న అంబేద్కర్ నగర్ లో ఆడపడుచులందరూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో పొన్నలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బగునూరే. మాధవ్ పటేల్, డ్వాక్రా సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు పట్ల. వరలక్ష్మి, చౌహాన్. కిషన్ పటేల్, అంబేద్కర్ నగర్ ఆడపడుచులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పసివాడి ప్రాణం తీసేసారు



**అనంతపురం ప్రతినిధి,**
**అక్టోబర్ 04, (రిపబ్లిక్ న్యూస్):**
కళ్యాణదుర్గం ప్రాంతంలో నెలరోజుల క్రితం ఓ బాలుడు అనాధగా అనంతపురంలోని ప్రభుత్వ శిశు గృహానికి అధికారులు తీసుకువచ్చారు. రెండు రోజుల క్రితం సంరక్షణ గృహంలో పనిచేస్తున్న ఇద్దరు ఆయాలు సులోచన, ఆదిలక్ష్మి గొడవపడి బాలుడికి పాలు ఇవ్వకపోవడంతో ఆకలితో మృతి చెందినట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ప్రభుత్వ శిశు గృహంలో నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల నెల రోజుల బాలుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై అధికారులను వివరణ కోరగా గొడవ 28 వ తేదీ జరిగిందని బాలుడు మూడో తేదీ మరణించాడు అని అధికారులు పొంతలు లేని సమాధానాలు చెబుతున్నారు. ఐ సి డి ఎస్ పి డి నాగమణిని వివరణ కోరగా తనకు విషయం ఇప్పుడే తెలిసిందని బాలుడి మృతికి సంబంధించి విచారణ చేపడతామని వివరించారు.

# తాత్కాలిక మరమ్మతుల పనులు పూర్తి చేయాలి
## -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతి నిది అక్టోబర్ 4( రిపబ్లిక్ న్యూస్)**గతంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు వంతెనలు చెరువుల తాత్కాలిక పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. శనివారం మెదక్ ,నిజాంపేట్ రామాయంపేట మండలోని పర్వతాపూర్, హవేలీ ఘనపూర్ మండలాలలో వర్షానికి దెబ్బతిన్న రోడ్లను వంతెనలను చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాత్కాలిక పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలన్నారు.

# పిఠాపురం లో ఆటో డ్రైవర్లకు కానుక



**పిఠాపురం అక్టోబర్ 4( రిపబ్లిక్ న్యూస్)**
పిఠాపురం శాసనసభ్యులు డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో పిఠాపురం టౌన్ లో గల అంబేద్కర్ భవన్ లో ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది ఆటో రిక్షా/ మాక్సి క్యాబ్/ మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.435.35 కోట్లు జమ చేయనున్న కూటమి ప్రభుత్వం. పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ఆటో డ్రైవర్లకు 2012 మంది లబ్ధిదారులకు మూడు కోట్ల ఒక లక్ష ఎనభై వేల రూపాయలు వేల రూపాయలు కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ గారు, జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు గారు, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు గారు, మాజీ ఎమ్మెల్యే జనసేన నాయకులు పెండెం దొరబాబు గారు, జనసేన నాయకులు డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ గారు, చేతుల మీదుగా చెక్కును రిలీజ్ చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,జనసేన నాయకులు,కార్యకర్తలు జన సైనికులు, వీర మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వికారాబాద్జిల్లా జెడ్పీపీఠం కైవసం చేసుకుంటాం
## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేల ధీమా





**వికారాబాద్ జిల్లా, అక్టోబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)** స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా జెడ్పీ పీఠం తమ పార్టీ కైవసం చేసుకుంటుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్, తాండూరు, పరిగి, కోడంగల్ మాజీ ఎమ్మెల్యేలు ధీమా వ్యక్తం చేశారు. శనివారం వికారాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నివాసంలోస్థానిక సంస్థల ఎన్నికల పై తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో జిల్లాలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు స్థానిక సంస్థల ఎన్నికలలో అనుసరించవలసిన దిశా నిర్దేశాల పై అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బరిలో నిలిపేందుకు గెలుపు గుర్రాలను ఎంపిక చేయాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా జెడ్పీ పీఠంతో పాటు ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవడం పక్క అని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# ఉత్పత్తితో పాటు భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి
## కేకే ఓసిపి కార్మికులకు ఘన సత్కారం



**మందమర్రి, అక్టోబర్ 04 (రిపబ్లిక్ న్యూస్):** సింగరేణి ఉద్యోగులు ఉత్పత్తి తోపాటు భద్రతకు సైతం ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. శనివారం ఏరియాలోని కేకే ఓసీపీ లో ఉత్పత్తి, మెయింటెనెన్స్ విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ఉద్యోగులను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓబి, బొగ్గును డిపార్ట్మెంటల్ యంత్రాలతో ఉద్యోగులు ఉత్పత్తి చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎం మల్లయ్య, మేనేజర్ కే రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకట వంశీధర్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఓసీసీ పిట్ కార్యదర్శి మర్రి కుమారస్వామి, ఓసిపి అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గంజాయి స్వాధీనం 6 మందిని అరెస్ట్



**చిత్తూరు: రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 4** బంగారుపాళ్యం-అరగొండ రోడ్డు ఫ్లైఓవర్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు సీఐ కె.శ్రీనివాసులు సిబ్బందితో తనిఖీల్లో గంజా విక్రయానికి సిద్ధమైన 6 మందిని పట్టుకుని, వారి వద్ద 2 కేజీల (రూ.60 వేల విలువ) గంజాను స్వాధీనం చేశారు. ఇరువరం గ్రామానికి చెందిన పరారీ అల్లాబక్ష్ వద్ద కొనుగోలు చేసి, స్థానికులకు ఎక్కువ ధరకు అమ్ముతుండంతో పట్టుకున్నట్లు సీఐ తెలిపారు.

# స్థానిక మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కి అభ్యర్థించిన జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య

## చౌటకుర్ మండల జడ్పీటీసీ టికెట్ బరిలో కాశపాగ ఇమ్మయ్య సతీమణి కాశపాగ దీన కుమారి





**అక్టోబర్ 4( రిపబ్లిక్ న్యూస్) ఆందోల్** చౌటకుర్ మండలం ఎస్సి మహిళ రిజర్వేషన్ ఉండటంతో జడ్పీటీసీ బరిలో అయన సతీమణి దీన కుమారి ని ఉండనున్నట్లు అయన ఒక ప్రకటన లో తెలిపారుగత 25 సంవత్సరలుగా తెలంగాణ రాష్ట్రం లో ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు కోసం అలుపెరుగనిపోరాటం చేస్తు 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సమితిలో మాజీ మంత్రి వర్యులు పల్లె బాబూమోహన్. ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారి సమక్షంలో పని చేసిన అయన చౌటకుర్ మండలం జడ్పీటీసీ ఎస్సి మహిళా రిజర్వేషన్ రావడం తో ప్రజలకు ఇంకా దగ్గరగా సేవలు అందించడానికి మంచి అవకాశం కలుగుతుంది అని ఆశభావం వ్యక్తం చేశారు ఇప్పటికె మండలం లోని పార్టీ వర్గాలతో. కులసంఘాల నాయకులతో మంతనాలు చేస్తు మద్దత్తును కూడగట్టుకుంటున్నారు ఇతర పార్టీల నాయకులు సైతం మద్దత్తును ఇస్తున్నారని అయన అన్నారు 12 సంవత్సరాలుగా పార్టీ లో పనిచేస్తున్న ఎక్కడ కుడా పార్టీలో క్రమశిక్షణ తప్పకుండ పనిచేసిన అయన సతీమనికే జడ్పీటీసీ టికెట్ ఇవ్వాలని అయన అన్నారు కొంతమంది రాజకీయ వ్యభిచారులు పదవులకోసం వస్తుంటారు%ఎ% పోతుంటారు డబ్బులు ఉంటేనే పదవులు వస్తాయానే అపోహాలో ఉన్న వాళ్లకు జ్ఞానోదయం కల్పించాలని అయన అన్నారు అన్ని పార్టీ లు స్థానికులకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఉద్యమం నడపిన ఆయన చౌటకుర్ మండలం లోకల్ వాళ్ళకే జడ్పీటీసీ టికెట్ కుడా ఇవ్వాలని అయన అన్నారు

# నూతన జాతీయ రహదారి పనులకు బ్రేక్!!

## పనులు చేసిన బిల్లులు చెల్లించడం లేదు -పనులు అడ్డుకున్న సబ్ కాంట్రాక్టర్లు

## బిల్లులు ఇవ్వక పోతే పురుగుల మందు సేవిస్తామని హెచ్చరిక







**యాలాల అక్టోబర్ 4 (రిపబ్లిక్ న్యూస్)**
తమ పనులు చేస్తున్న గత 6 నెలల నుంచి బిల్లులు మాత్రం రావడంలేదని సబ్ కాంట్రాక్టర్లు నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి రోడ్డు పనులను నిలిపివేశారు. భూత్పూర్ నుంచి మన్నెకేలి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి రోడ్డు పనులను అపి,సాన్వేర్ రైల్ టెక్ ప్రైవేట్ లిమిటేడ్ కార్యాలయం ముందు ఆందోళన కు దిగారు. బిల్లులు చెల్లించకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతామని హెచ్చరించారు. శనివారం యాలాల మండలం లక్ష్మీనారాయణ చౌరస్తాలోని సాన్వేర్ రైల్ టెక్ ప్రైవేట్ లిమిటేడ్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. భూత్పూర్ టు మన్నెకెల్లి 167 వ జాతీయ రహదారి సాన్వాస్ రైల్ టేల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బిల్లులు చెల్లించడం లేదని జాతీయ రహదారి నిర్మాణం కార్యాలయం ముందు సబ్ కాంట్రాక్టర్ల నిరసనకు దిగారు.
ప్రాజెక్ట్ మేనేజర్ ఎల్లారెడ్డిని సబ్ కాంట్రాక్టర్లు నిలదీసారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టర్లు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కోస్గి నుంచి తాండూరు మీదుగా కర్ణాటక రాష్ట్రం చించొల్లి వరకు 167 జాతీయ రహదారి పనులను హైదరాబాద్ లోని ఓ సంస్థ టెండర్ దక్కించుకుందని తెలిపారు. ఆ సంస్థ ద్వారా సాల్వేర్ రైల్ టెక్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ సబ్ కాంట్రాక్టర్ల ద్వారా పనులు చేయిస్తుందని తెలిపారు. ఈ సంస్థకింద రోడ్డు కోసం వాహనాలతో పాటు మట్టి, గ్రావెల్, పిచ్ వంటి వివిధ పనులను నిర్వహించేందుకు పదుల సంఖ్యలో సబ్ కాంట్రాక్టర్లు పనులు చేయిస్తున్నారని తెలిపారు. డైరెక్టర్లు బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. బిల్లులను పక్కదారి పట్టిస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. బిల్లులు చెల్లించకపోవడం వల్ల జీఎస్టీ భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించాలని ప్రశ్నిస్తే.. సబ్ కాంట్రాక్టర్లపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బిల్లులు చెల్లించకపోతే కార్యాలయం ముందు పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడుతామని హెచ్చరించారు. ఈ విషయంపై సాన్ వేర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ యజమాన్యంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని, మంగళవారం రోజు వరకు వేచి చూడాలని దాటవేశారు. మంగళవారంలోపు సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సబ్ కాంట్రాక్టర్లు హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు - సుమారు 300 మంది -మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి













**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 05రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పెద్ద శంకరంపేట్ మండలం సంగారెడ్డి పేట్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను అమలు చేయడంలో విఫలమైంది అని ఈ ఎమ్మెల్యే ఎన్నికల ముందు బాండ్ పేపర్లు రాసిచ్చి నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని గ్రహించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి చేస్తున్న పోరాటానికి ఆకర్షితులై సంగారెడ్డి పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ రావు, మరియు నారాయణఖేడ్ మండలం మద్వార్ తండాకు చెందిన శంకర్ నాయక్, కంగ్టి మండలం రాసోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండరి మాదిగి రాజు మాల రాజు వారి అనుచరులు సుమారు 300 మందితో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ సర్పంచులు జగదీశ్వర్ చారి, రాజు, సాయిలు, ప్రకాష్ పటేల్, మాధవరావు పటేల్ తదితరులు ఉన్నారు.

# ఆరెస్సెస్ శతజయంతి వైభవం

## కోరుట్లలో ఘనంగా పదసంచలన్







**కోరుట్ల టౌన్, అక్టోబర్ 04 (రిపబ్లిక్ న్యూస్)** భారత మాతకు సతత సేవ చేస్తున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) శతజయంతి ఉత్సవాల్లో భాగంగా, కోరుట్ల పట్టణంలో శనివారం పదసంచలన్ మహోత్సవం చరిత్రలో నిలిచిపోయే విధంగా అద్భుతంగా జరిగింది. సుమారు 2,000 స్వయంసేవకులు పూర్ణ గణవేష్‌లో క్రమశిక్షణతో, ఒకే లయలో అడుగులు వేసి భారత మాతకు అంకితం అయిన జాతీయ గర్వయాత్రగా మార్చారు. రూట్‌లో ప్రజలు ఇరువైపులా నిలబడి, స్వయంసేవకులపై పూల వర్షం కురిపిస్తూ ఆ మహోత్సవాన్ని మరింత వైభవోపేతంగా తీర్చిదిద్దారు. పదసంచలన్ మార్గం దుర్గా దేవాలయం నుంచి ప్రారంభమై, నంది చౌక్, బస్‌స్టాండ్ నుండి కార్గిల్ చౌక్, గాంధీ రోడ్, వెంకటేశ్వర దేవాలయం, శాఖ గ్రంథాలయం, నుండి తిరిగి కాలేజీ గ్రౌండ్ దుర్గా దేవాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ మహోత్సవం అందించిన సందేశం మన అడుగులు ఒకే లయలో పడ్డప్పుడు, మన ఏకత్వం జగమంతా గర్జిస్తుంది. మన క్రమశిక్షణే మన బలం, మన విలువలే మన గౌరవం. ప్రతి స్వయంసేవక్ అడుగు జాతి గర్వాన్ని ప్రతిధ్వనింపజేసిందన్నారు. ఈ మహోత్సవం కోరుట్ల చరిత్రలోనే కాదు, జాతి గర్వయాత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి స్వయంసేవక్, ప్రజలు, నిర్వాహకులకు హృదయపూర్వక నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

# బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ 62.21 లక్షల ఆదాయం





**చౌడేపల్లి అక్టోబర్ 04 రిపబ్లిక్ న్యూస్** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శనివారం నిర్వహించిన హుండీ లెక్కింపు ద్వారా రూ 62,21,142లు ఆదాయంగా సమకూరినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. ఆలయంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో నగదు తో పాటు 72 గ్రాముల బంగారం, 75 గ్రాముల వెండి ఇతర దేశాల కరెన్సీ అమ్మవారికి భక్తులు కానుకలుగా వేశారన్నారు అదేవిధంగా కొండకిందగల రణభేరి గంగమ్మ దేవస్థానం హుండీ ద్వారా రూ 46,310 లు ఆదాయంగా సమర్పిరిందన్నారు .ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ ,ఆలయ అధికార, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# గువ్వల రమేష్ రెడ్డి ఇంటిని సందర్శించిన శాప్ చైర్మన్



**చౌడేపల్లి అక్టోబరు 04 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని గడ్డం వారి పల్లి పంచాయతీ తెల్ల నీళ్లపల్లిని శాప్ చైర్మన్ రవి నాయుడు సందర్శించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఇంటికి ఆయన వచ్చారు ఆయనను గువ్వల రమేష్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు పుష్ప గుచ్ఛమిచ్చి దుశాలవాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కూటమి ప్రభుత్వంలో అమలవుతున్న ప్రజా రంజక పథకాలపై సమీక్షించారు ముఖ్యంగా క్రీడల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ఇరువురు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి , నాయకులు బోయకొండ సుబ్బు, ఎనమసానిపల్లి నాగరాజు రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ, సోషల్ మీడియా ప్రతినిధి కళ్యాణ్, పవన్ ,అర్జున్ రాయల్ ,పాలెం రెడ్డి ,సోము తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దసరా వేడుకలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 4**
మదనపల్లె మండలం కొత్తఇండ్లలో వైసిపి నాయకుల ఆహ్వానం మేరకు దసరా ఉత్సవాలలో భాగంగా దుర్గామాతను మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు,కార్యకర్తలు, స్దానిక ప్రజలు నిస్సార్ అహమ్మద్ కు అపూర్వ స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్,మాజీ జడ్పటీసీ భాస్కర్,హబీబ్,కిరణ్,చరణ్,గంగులమ్మ, రూప,చంద్ర వైసిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతులమీదుగా మదనపల్లెలో "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ప్రారంభం

## KMR ఫంక్షన్ హాల్లో ఆటో డ్రైవర్లకు మెగా చెక్కు పంపిణీ

## -హాజరైన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి






**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 4**
లక్షలాదిమంది డ్రైవర్లకు ఆర్థిక చేయూత అందిస్తూ ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించడం సిఎం చంద్రబాబునాయుడు కే సాధ్యమైందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా మదనపల్లెలో "ఆటో డ్రైవర్ల సేవలో"పథకం ఘనంగా ప్రారంభించారు. పట్టణంలోని %ఖవీ=% ఫంక్షన్ హాల్ లో కూటమి శ్రేణులు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారుల సమక్షంలో పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్ల సేవలో" శ్రీకారం చుట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దసరా కానుకగా ఆటో రిక్షా/మాక్సి క్యాబ్/మోటార్ క్యాబ్ డ్రైవర్లకు "ఆటో డ్రైవర్ల సేవలో..." పథకంతో ఏడాదికి 15000 వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 90 వేల 234 మందికి గాను ఏడాదికి 435.35 కోట్లతో అర్హులైన ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూర నుందని తెలిపారు.స్వయం శక్తితో చెమటోర్చి కష్టపడే కార్మికులకు ప్రభుత్వం చేయూత నిచ్చి ఆదుకోవడం అభినంద నీయమని అన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఉన్నా ఆటో డ్రైవర్లకు సంక్షేమం అందించడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. జనసేన,టిడిపి,బీజేపీ పార్టీ నాయకులు,వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాలు,గ్రామ స్థాయి నాయకులు,నియోజవర్గ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డిని కలిసిన రామసముద్రం మండల వైఎస్ఆర్సిపి నాయకులు





**రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్) అక్టోబర్ 4**
రామసముద్రం మండలం కు చెందిన కొంతమంది నాయకులు మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి కి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా ఉన్నత పదవులు వచ్చినందువలన మదనపల్లిలో ఆయనను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీకి అండగా ఉంటానని మీ వెంట ఎల్లవేళలా ఉండి పార్టీ కోసం కష్టపడతామని భరోసా ఇవ్వడం జరిగింది. అలాగే గుండ్లూరి షమీం అస్లామ్ కు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు పార్టీకి అన్ని విధాల కృషి చేసి అభివృద్ధి వైపు కొనసాగిస్తానని తెలిపారు.

# బుడ్డా అన్న - ఆటో అడ్డా - చంద్రన్న కానుక





**ఆత్మకూరు అక్టోబర్ 4, (రిపబ్లిక్ న్యూస్):** సూపర్ సిక్స్ లో భాగంగా ఆగస్టు 15న అమలు చేయబడిన శ్రీ శక్తి పథకం కారణంగా ఆటో డ్రైవర్లకు చేయూతగా సూపర్ సెవెన్ ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రవేశపెట్టి శనివారం ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ల ఖాతాలో 15వేల రూపాయల చొప్పున మొత్తం 2,90,996 మంది డ్రైవర్లకు లబ్ధి చేకూరే విధంగా మొత్తం 436 కోట్ల రూపాయలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మన ప్రియతమ నేత- శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, బిజెపి ఇన్చార్జ్ మోమిన్ షబానా, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## శ్రీశైలం దేవస్థానానికి సూర్య కన్ స్ట్రక్షన్స్ కంపెనీ మినీ బస్ విరాళం

### మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా వాహనం తాళాలు అందజేత






**శ్రీశైలం ,అక్టోబర్, 4,(రిపబ్లిక్ న్యూస్ )**భక్తుల సౌకర్యార్యం శ్రీశైలం దేవస్థానానికి విజయవాడకు చెందిన సూర్య కన్ స్ట్రక్షన్స్ కంపెనీ రూ.23 లక్షల విలువచేసే 25 సీట్ల సామర్థ్యం గల మినీ బస్ ను విరాళంగా అందజేసింది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా వాహనం తాళాలను దేవస్థానం అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సూర్య కన్ స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావుతో పాటు 20 ళ్లసూత్రాల కమిటీ మాజీ ఛైర్మన్ వై.సాయిబాబు, శ్రీశైలం దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ ఆర్.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహబూబ్ సుబహాని గ్యార్మీ ఉరుసు ఉత్సవం

### కుల మతాలకు అతీతంగా హాజరైన భక్తులు

### ముఖ్య అతిథులుగా అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం





**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 04, (రిపబ్లిక్ న్యూస్):**నగరంలోని శ్రీనివాస్ నగర్ సమీపంలో ఉన్న విశాల్ మార్ట్ దగ్గరలోని షాహి గౌసే ఆజం ఆసార్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్ సుబహాని (దస్తగిరి స్వామి) గ్యార్మీ ఉత్సవాల కార్యక్రమాన్ని శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు స్వామివారి కేశ దర్శనాన్ని ప్రజల సందర్శన కోసం ఉంచారు. స్వామి వారి కేశ దర్శనాన్ని వారు చేసుకున్నారు. నగరంలో గత కొన్నేళ్ల నుంచి స్వామివారి ఉరుసు మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా మారిందని తెలిపారు. నిర్వాహకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కర్నూలు నుండి హజరత్ సయ్యద్ ఖమర్ పీర్ ఖాదరి ప్రత్యేక దువా కార్యక్రమం మరియు తెహరిక్ ఫైజానే ఉమర్ ఫరూక్ అధ్యక్షులు అయినటువంటి హజరత్ హసన్ రజా ద్వారా ప్రత్యేక దువా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోజన సదుపాయాన్ని కల్పించడంతో కుల మతాలకు అతీతంగా ఉత్సవంలో పాల్గొని స్వామివారి ప్రత్యేక కృపను అందరూ పొందారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇసాక్, కమల్ భూషణ్, షాహే గౌసే ఆజం కమిటీ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, సెక్రటరీ నవీద్ ఖాన్, ట్రెజరర్ అబ్దుల్ సమీ, మహబూబ్ బాషా, నిసార్, హుస్సేన్, మొహమ్మద్ ఆసిఫ్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వృత్తి విద్య కోర్సులతో స్వయం ఉపాధి అవకాశాలు - జీసిడివో సువర్చల

### శిక్షణలో బండి ఆత్మకూరు మోడల్ స్కూల్ విద్యార్థుల నైపుణ్యం






**బండి ఆత్మకూరు, అక్టోబర్ 4, (రిపబ్లిక్ న్యూస్):**

వృత్తి విద్య కోర్సులతో భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని జీసిడిఓ సువర్చల అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి నుండి 12వ తరగతి వరకు వృత్తివిద్య (ఒకేషనల్ కోర్సు)లో భాగంగా బ్యూటీ, వెల్నెస్ కోర్సు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఇంటర్న్షిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అవసరమైన నైపుణ్యాలను అర్జించేందుకు శిక్షణనిస్తారు. అయితే ఇటీవల నంద్యాల పట్టణంలోని కరీనా బ్యూటీ,స్పా,సలూన్, శ్రీ సాయి బ్యూటీ పార్లర్, శ్రీ లాస్య బ్యూటీ పార్లలలో జరుగుతున్న ఇంటర్న్షిప్ కేంద్రాలను జిల్లా జిసిడిఓ సందర్శించారు. ఆమె వెంట బండి ఆత్మకూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రాఫీ ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కస్టమర్లకు ఫేషియల్, మేని క్యూర్, పేడిక్యూర్, మెహందీ వంటి సేవలు అందించారు. అలాగే గాల్వానిక్, హై ఫ్రీక్వెన్సీ, డాండ్రఫ్ ట్రీట్మెంట్ వంటి ఆధునిక చికిత్సల గురించి ఆమె విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కాగా వీటన్నింటిని పరిశీలించిన ఆమె విద్యార్థులు కస్టమర్ల పట్ల వ్యవహరించిన తీరు, వారు చూపిన ప్రతిభ పై జిసిడిఓ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. బ్యూటీ,వెల్నెస్ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను ఆమె విద్యార్థులకు వివరించారు. శిక్షణ విద్యార్థులు ఒక నిర్దిష్ట ఆచరణాత్మక నైపుణ్యం సాధించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కాగా ఏపీ మోడల్ స్కూల్ బండి ఆత్మకూరు ఒకేషనల్ ట్రైనర్ భవ్య ఆధ్వర్యంలో సుమారు 25 మంది విద్యార్థులకు ఇంటర్న్షిప్ ప్రోగ్రాం ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జి అందించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నారని కొనియాడారు. అలాగే ఈ ప్రోగ్రాంకు సహకరించిన సర్వ శిక్ష అభియాన్, ప్రిన్సిపల్ అబ్దుల్ రఫీ, విద్యార్థుల తల్లిదండ్రులకు ట్రైనర్ భవ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం భరోసా

### టిడిపి మండల ఇన్చార్జి లాయర్ కృష్ణారెడ్డి

### బండి ఆత్మకూరులో అట్టహాసంగా ఆటో డ్రైవర్ల సేవా పథకం ప్రారంభోత్సవం

### 315 మంది ఆటో డ్రైవర్లకు..

### రూ 47,25000 లక్షలు మంజూరు





**బండి ఆత్మకూరు,అక్టోబర్ 4, (రిపబ్లిక్ న్యూస్):-** సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా కూటమి ప్రభుత్వం మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. దీంతో ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఆటో డ్రైవర్ల సేవా పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థికంగా భరోసా కల్పించిందని టిడిపి మండల ఇన్చార్జి లాయర్ ముమ్మడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవా పథకం ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా బండి ఆత్మకూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో గాయత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ పద్మావతి, ఈవోపిఆర్డి రామకృష్ణ వేణిలు హాజరు కాగా తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జితో పాటు ఆ పార్టీ నాయకులు నందిపాటి నరసింహారెడ్డి, బైరెడ్డి సుబ్బారెడ్డి, కంచర్ల మనోహర్ చౌదరి, వెంకటాపురం శ్రీనివాసులు, సొసైటీ చైర్మెన్లు పరమాటూరు సాయిబాబ రెడ్డి, ఎ.కోడూరు వైవి సుబ్బారెడ్డి, లక్ష్మీదేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా 335 మంది ఆటో డ్రైవర్లు ఆటో డ్రైవర్ల సేవా పథకానికి దరఖాస్తు చేసుకోగా 315 మంది ఆటో డ్రైవర్లకు రూ 47.25000 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. వీరిలో 20 మంది ఆటో డ్రైవర్లు వివిధ కారణాలవల్ల ఈ పథకానికి అర్హత సాధించలేక పోయారని చెప్పారు. ఉచిత బస్సు వల్ల ఆటో డ్రైవర్లకు ఇబ్బందులు తలెత్తకుండా ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల సేవా పథకం ప్రవేశపెట్టి వారి ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయడం సంతోషకరమన్నారు. కూటమి ప్రభుత్వం ఒకవైపు ప్రజా సంక్షేమం,మరోవైపు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతుందని తెలిపారు. అలాగే శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ప్రజలు మంచి చేసిన వారిని మరవరాదన్నారు. అనంతరం గ్రామాల వారీగా ఆటో డ్రైవర్లకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా కానుకతో ఆటో డ్రైవర్ల కళ్లలో ఆనందం ..

### ఎమ్మెల్యే దగ్గుపాటి

### అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి భారీ ఆటోల ప్రదర్శన

### ఖాకీ దుస్తులు వేసుకుని ఆటో నడిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### జిల్లాలో 9275మందికి రూ.13.91 కోట్ల లబ్ధి.. ఎమ్మెల్యే దగ్గుపాటి







**అనంతపురం సంక్షేమం, అక్టోబర్ 04,(రిపబ్లిక్ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం దసరా కానుకగా ఇవాళ రూ. 2లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. నగరంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు.వందలాదిమంది ఆటో డ్రైవర్లు అర్బన్ టిడిపి కార్యాలయం వద్దకు ఆటలతో సహా వచ్చారు. అనంతరం టిడిపి నాయకులు, ఆటో డ్రైవర్లతో కలిసి ఈ ప్రదర్శన సాగింది. రవాణాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా ఖాకీ దుస్తులు ధరించి ఆటో నడుపుతూ అందర్నీ ఆకర్షించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న సభా వేదిక వరకు ఈ ప్రదర్శన సాగింది. మార్గమధ్యలో అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లాకు సంబంధించిన మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. మొత్తం 9275 మంది ఆటో రిక్షా, మాక్సీక్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్ కుటుంబాలకు రూ.13.91 కోట్ల సాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం 11లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం 15 నెలల్లోనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ఆర్థికంగా భారమైనప్పటికీ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. నగరంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతంగా జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నగరం నుంచే ప్రకటించడం సంతోషకరమన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ కు రూ.15 వేలు చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. అర్బన్ నియోజకవర్గంలో 1137 మంది డ్రైవర్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 436 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెప్పారు. ఈ పథకాన్ని ప్రతియేటా అమలు చేయడం వలన రవాణా రంగం వృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం కొంత మందికి మాత్రమే 10వేలు సాయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాఠశాల ప్రారంభ సమయంలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. మొత్తం 67 లక్షల మందికి పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ కృషి వలన రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సంవత్సరకాలంలో అనేక పరిశ్రమలు వచ్చాయన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజల సొమ్ము ఆదాముతోందన్నారు. రానున్న నాలుగేళ్లలో అనంతపురం జిల్లాకే రెండు లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినందుకు ఆయన అర్బన్ నియోజకవర్గ ఆటో డ్రైవర్ల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, రవాణా శాఖ అధికారి సురేష్ నాయుడు, అడిషనల్ కమిషనర్ పావని, తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారం, సింగవరం రవి, సుధాకర్ నాయుడు, రంగాచారి, పోతుల నరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, బొమ్మినేని శివ, కడియాల కొండన్న, పరమేశ్వర్, బెస్త పవన్ కుమార్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిడిపి జిల్లా ప్రతినిధి సరిపూటి రమణ, కుంచపు వెంకటేష్, సాకే లక్ష్మీనరసింహ, సుధాకర్ యాదవ్, వన్నూరప్ప, దలవాయి వెంకటనారాయణ, సంఘ తేజస్విని, ఆటో డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

### - అఖిల భారత రైతు కూలి సంఘం డిమాండ్



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 4,(రిపబ్లిక్ న్యూస్):** అఖిలభారత్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ వీరేంద్ర గౌడ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఎమ్మిగనూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అఖిలభారత రైతు కూలి సంఘం డిమాండ్ చేసింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం సత్తన్న ఎస్ బాబు గారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలాన్ని అతిరుష్టి విపత్తుగా ప్రకటించుటకు గాను గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎమ్మిగనూరు లోని అన్ని గ్రామాల నందు రైతులు వేసుకున్న అన్ని రకాల పంటలు కూడా నీట మునిగి నష్టాలపాలు అయి ఉన్నారు ప్రధాన పంటలు అయినా ప్రతి వేరుశనగ ఉల్లి ఆముదము సద్ద కొర్ర పొద్దుతిరుగుడు మిరప మరియు మొక్కజొన్న తదితర పంటలు అధిక వర్షాల వల్ల భారీగా నష్టం వాటిల్లింది రైతులు ఒక ఎకరానికి సుమారు 40 వేల రూపాయల నుండి 50 వేల రూపాయల దాకా పెట్టుబడి పెట్టుకొని సాగు చేసిన పంటలు అధిక వర్షాలకు పూర్తిగా పంటలు నాశనం అయినాయి ఎమ్మిగనూరు మండలాన్ని అతివృష్టి విపత్తు కరువు మండలంగా ప్రకటించి ప్రతి రైతుకు ఒక ఎకరానికి 40000 నుండి 50వేల రూపాయల వరకు నష్టపరిహారము అందే విధముగా చర్యలు తీసుకుని అహర్నిశలు కష్టపడి అప్పులు తెచ్చి శ్రమించి గంపెడు ఆశతో వ్యవసాయం చేస్తే వ్యవసాయం గిట్టుబాటు ధరలు లేక అప్పులు తీరక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ఎమ్మిగనూరు మండలాన్ని అతివృష్టి విపత్తు కరువు మండలముగా ప్రకటించి రైతులకు ఒక ఎకరానికి 40000 నుండి 50 వేల రూపాయల వరకు నష్టపరిహారము ప్రకటించగలరని కోరడమైనది ఈ కార్యక్రమంలో బాలముని గౌస్ చంద్ర ఇసుపు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ ఏ.సిరి కి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేషన్ డైరెక్టర్



**ఓర్వకల్ ప్రతినిధి ,అక్టోబర్ 4,(రిపబ్లిక్ న్యూస్)**

శనివారం,కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతన జిల్లా కలెక్టర్ ఏ.సిరి ని ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్–జి.నాగముని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం చేతికి అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగాఏపీఈడబ్ల్యూఐడిసి డైరెక్టర్–జి.నాగముని జిల్లా కలెక్టర్ ఏ.సిరితో మాట్లాడుతూ మీలాంటి సిన్సియర్ ఆఫీసర్ల సేవలు జిల్లాకు చాలా అవసరమని అన్నారు. కర్నూలు జిల్లాని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com